# దేశవ్యాప్తంగా జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ పిలుపు



**శుభోదయ దైనమిక్ న్యూస్ హుజూర్ నగర్ :** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఆలంబిస్తున్న కార్మిక కర్షక రైతు, కూలీ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఆగస్టు 10న నిర్వహించనున్న జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హుజూర్నగర్ మండల పరిధిలోని కరక్కాయల గూడెం గ్రామంలో శాఖ సమావేశం అనంతరం జైల్ భరో కరపత్రం ఆవిష్కరించి పోసనబోయిన హుస్సేన్ మాట్లాడారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి తీసుకు వచ్చిన ఈ బి గ్రామ్ జి చట్టం గ్రామీణ పేదల పని హక్కును కాల రాస్తుందని వారు తీవ్రంగా విమర్శించారు. పని హక్కును ప్రభుత్వ బాధ్యత నుంచి తప్పించి కోటాలు నిబంధనలు ఆర్థిక బారాలతో రాష్ట్రాలపై మోపి కోట్లాది గ్రామీణ పేదలను నిరుద్యోగంలోకి నెట్టే కుట్ర జరుగుతుందని అన్నారు. ఈ ప్రజా వ్యతిరేక చట్టాన్ని రద్దు చేసి ప్రతి గ్రామీణ కుటుంబానికి ఏడాదికి కనీసం 200 రోజుల ఉపాధికి చట్టబద్ధ హామీ జీవనానికి సరిపడే వేతనం సమయానికి కూలి చెల్లింపు పని అడిగిన ప్రతి ఒక్కరికి పని కల్పించే వ్యవస్థను పునరుద్ధరించే వరకు దేశ వ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని అన్నారు. ఆహార భద్రత పై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న దాడులను వెంటనే నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థను సార్వత్రికంగా అమలు చేసి ప్రతి కుటుంబానికి తగిన పరిమాణంలో బియ్యం, గోధుమలు, పప్పులు, వంట నూనె, చక్కెర, ఉప్పు తదితర నిత్యవసర వస్తువులను అందించాలని కోరారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరినారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి నెట్టే వెంకటేశ్వర్లు, పబ్బతి కోటయ్య, సావిత్రి, మద్ద నాగరాజు, వెంకటేశ్వర్లు, గోపి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ భద్రత -- వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

పెద్ద శంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి

మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలంలోప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా విద్యుత్ ప్రమాదాల అవకాశాలు ఎక్కువగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఇటీవల రాష్ట్రంలో వర్షాల సమయంలో విద్యుత్ షాక్‌ల వల్ల ప్రమాదాలు చోటుచేసుకున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించడం అత్యంత అవసరం.

ప్రజలు తప్పనిసరిగా పాటించవలసిన జాగ్రత్తలు:

తెగిపోయిన లేదా కిందపడిన విద్యుత్ తీగలకు ఎట్టి పరిస్థితుల్లోనూ దగ్గరగా వెళ్లవద్దు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, జంక్షన్ బాక్సుల వద్ద నీరు నిల్వ ఉంటే వాటికి దూరంగా ఉండండి. తడి చేతులతో విద్యుత్ స్విచ్‌లు లేదా ఎలక్ట్రికల్ పరికరాలను తాకవద్దు. పిల్లలను విద్యుత్ స్తంభాలు, తీగలు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తగా చూడాలి. ఇంట్లో వైరింగ్, ఎర్తింగ్ సరిగా ఉందో లేదో పరిశీలించుకుని, లోపాలు ఉంటే అర్హత కలిగిన ఎలక్ట్రిషియన్‌తోనే మరమ్మతులు చేయించాలి. చెట్లు విద్యుత్ తీగలపై పడినా లేదా తీగలు వాలి కనిపించినా వెంటనే విద్యుత్ శాఖకు సమాచారం ఇవ్వాలి. వర్షం, ఉరుములు, మెరుపుల సమయంలో విద్యుత్ స్తంభాలు లేదా చెట్ల కింద నిలబడవద్దు. ఎవరైనా విద్యుత్ షాక్‌కు గురైతే నేరుగా తాకకుండా, ముందుగా విద్యుత్ సరఫరా నిలిపివేసి సహాయక చర్యలు చేపట్టి వెంటనే 108 లేదా సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలి. కురుస్తున్న వర్షాలకు వాహనదారులు రోడ్లపై వెళ్లేటప్పుడు నెమ్మదిగా వెళ్లాలి "ప్రజల ప్రాణ భద్రతే మా ప్రాధాన్యం. వర్షాకాలంలో చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాపాయానికి దారితీయవచ్చు. ప్రతి ఒక్కరూ విద్యుత్ భద్రతా నియమాలను పాటించి, ప్రమాదాలను నివారించేందుకు పోలీసు మరియు విద్యుత్ శాఖ అధికారులతో సహకరించాలి




## -ఖీజ రేపే లాస్ట్.. గడువు పొడిగిస్తారా?




**నడిగూడెం శుభోదయ దైనమిక్** వర్క్ రేషన్ కార్డుల ఈకేవైసీకి రేపటితో గడువు ముగియనుంది. అయితే ఇంకా చాలామంది దీన్ని పూర్తి చేయలేదు. అలాంటి వారి లిస్టు ఇప్పటికే రేషన్ షాపులకు చేరింది. ఈకేవైసీ చేసుకోకపోతే వచ్చే నెల నుంచి రేషన్ రాదని ఇప్పటికే అధికారులు హెచ్చరించారు. దీంతో పూర్తి చేయనివారు వెంటనే చేయించుకోవాలని సూచిస్తున్నారు. ఇక ఈ గడువును మరికొన్ని రోజులు పొడిగిస్తారా లేదా? అనేది క్లారిటీ రావాల్సి ఉంది.

## నడిగూడెం : ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలి



**నడిగూడెం శుభోదయ దైనమిక్** వార్త నడిగూడెం రైతు వేదికలో ఎమ్మార్వో మంగా ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. నిర్దేశిత గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేసి, క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని బీఎల్వోలు, సూపర్ వైజర్లు, బీఎల్ఎలకు సూచించారు. సమావేశంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## చలమల్ల తులసమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసిన కీసర సంతోష్ రెడ్డి



**శుభోదయ దైనమిక్ న్యూస్ మోతే జూలై 30** మోతే మండలం సర్వారం గ్రామంలో ఇటీవల మరణించిన స్వర్గీయ చలమల్ల తులసమ్మ దశదినకర్మలో పాల్గొన్న చిత్రపటానికి పూలమాలు వేసే నివాళులర్పించిన కుటుంబ సభ్యులను పరామర్శించిన మోతే మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి ఇట్టి కార్యక్రమంలో గ్రామ నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రైతన్నలబిఅవగాహనబిసదస్సు ఏర్పాటు చేసిన సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ పోలీసులు.



**శుభోదయ దైనమిక్ న్యూస్ హుజూర్ నగర్ :** పంట కాల్వల లిఫ్ట్ ఇరిగేషన్ నిర్వహణ, భద్రతలో సంబంధిత ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేయాలలని .జిల్లాకలక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఐఏఎస్ తెలిపారు. రైతులకు అండగా ఉండి ట్రాన్స్ఫార్మర్ దొంగతనాల నివారణ కోసం పోలీసు వ్యవస్థ కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ తెలిపారు. వ్యవసాయానికి ఉపయోగంగా ఉండే లిఫ్ట్ ల నిర్వహణ బాధ్యత, భద్రత, దొంగతనాల నివారణ అంశాలు ఎజెండా గా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు హుజూర్నగర్ నియోజకవర్గ పరిధి పోలీసుల ఆధ్వర్యంలో హుజూర్నగర్, కోదాడ నియోజక వర్గాలకు చెందింది రైతులకు, ఇరిగేషన్, విద్యుత్, వ్యవసాయ అధికారులకు పెద్ద ఎత్తున అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి కోదాడ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి , జిల్లా కలక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఐఏఎస్ , జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ హాజరై రైతులను ఉద్దేశించి లిఫ్ట్ నిర్వహణకు సామాజిక బాధ్యత, దొంగతనాల నివారణలో పోలీసులతో భాగస్వామ్యం అంశాల గురించి, జిల్లాల్లో ఇరిగేషన్ లిఫ్ట్ లు, కాల్వలు అభివృద్ధి, వ్యవసాయ అభివృద్ధి లో ప్రభుత్వ పథకాల గురించి మాట్లాడారు.

## మోతె మండలంలో పీడీ ఆకస్మిక తనిఖీ



**మోతె, శుభోదయ దైనమిక్ వార్త** మోతె మండలంలో జిల్లా పీడీ గురువారం ఆకస్మికంగా పర్యటించి మండల పరిషత్ కార్యాలయం, వి.బి.జి. (ఎదీ+) కార్యాలయాలను తనిఖీ చేశారు. హాజరు పట్టికను పరిశీలించి, కంప్యూటర్ ద్వారా జరుగుతున్న పనులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం మోతె గ్రామంలో జరుగుతున్న వనమహోత్సవ కార్యక్రమాన్ని పరిశీలించి, మొక్కల నాటడం, బ్రష్‌వుడ్ ఫెన్సింగ్ పనులను నాణ్యతతో చేపట్టాలని కూలీలకు సూచించారు. కూలీలు వేతనాలు ఆలస్యమవుతున్నాయని తెలియజేయగా, త్వరలోనే చెల్లింపులు జరుగుతాయని పీడీ హామీ ఇచ్చారు.తర్వాత నర్సరీ వర్క్‌సైట్‌ను పరిశీలించిన పీడీ, వర్క్ డిమాండ్ నమోదు చేయని గ్రామపంచాయతీలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఎంపీడీవో సందీప్ కుమార్‌కు ఆదేశించారు.ఈ తనిఖీలో ఈసీ దాసరి శ్రీహరి, టీఏ సురేష్, కూలీలు పాల్గొన్నారు.

## చలమల్ల తులసమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసిన కీసర సంతోష్ రెడ్డి



**శుభోదయ దైనమిక్ న్యూస్ మోతే జూలై 30** మోతే మండలం సర్వారం గ్రామంలో ఇటీవల మరణించిన స్వర్గీయ చలమల్ల తులసమ్మ దశదినకర్మలో పాల్గొన్న చిత్రపటానికి పూలమాలు వేసే నివాళులర్పించిన కుటుంబ సభ్యులను పరామర్శించిన మోతే మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి ఇట్టి కార్యక్రమంలో గ్రామ నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## దగ్గుపాటి కిరణ్ కుమార్ మృతితో మాల సమాజానికి తీరని లోటు: దగ్గుపాటి బాబురావు



**శుభోదయ దైనమిక్ ,హుజూర్‌నగర్** హుజూర్‌నగర్ మున్సిపాలిటీ 8వ వార్డు గోవిందపురానికి చెందిన దగ్గుపాటి కిరణ్ కుమార్ అకాల మరణం మాల సమాజానికి తీరని లోటని నియోజకవర్గ మాల మహానాడు అధ్యక్షుడు దగ్గుపాటి బాబురావు అన్నారు. కిరణ్ కుమార్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఆయన, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మాల మహానాడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా, రాష్ట్ర నాయకులు, కౌన్సిలర్లు కోలా ఉదయభాను, ధనమ్మ జెల్, దగ్గుపాటి కవిత బాబురావుతో పాటు పలువురు మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు

## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి: బొల్లం మల్లయ్య యాదవ్



**శుభోదయ దైనమిక్ న్యూస్, మోతే,** వర్షాభావంతో పత్తి సహా పంటలు ఎండిపోతుండటంతో రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం మోతె మండలం హుస్సేనాబాద్ గ్రామంలో పంటలను పరిశీలించిన ఆయన, వ్యవసాయ, రెవెన్యూ అధికారులు వెంటనే పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు నష్టపరిహారం అందించాలని కోరారు. అలాగే కాలువల ద్వారా నీటిని విడుదల చేసి చెరువులను నింపడంతో పాటు విత్తనాలు, ఎరువులు సకాలంలో అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణలోపాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**శుభోదయ దైనమిక్ న్యూస్ మోతే జూలై 30** మోతే మండలం కేంద్రం వాస్తవ్యులు జిల్లపల్లి సోమయ్య చంద్రకళ కుమార్ రిషిత నూతన పట్టు వస్లంకరణ కార్యక్రమంలో కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని చిన్నారిని అక్షింతలు వేసి ఆశీర్వది చారు యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు యాదవ్ జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వరరావు. మాజీ ఎంపీపీ ఆరే లింగారెడ్డి. మండల నాయకులు మిక్కిలి లేని సతీష్ బాబు. దేవుల నాయక్. మద్ది మధుసూదన్ రెడ్డి. షేక్ జానీ పాషా. శ్రీనివాస్ రెడ్డి. తరుణ్. నవీన్ తదితరులు పాల్గొన్నారు

## స్త్రీనిధి ఉమ్మడి జిల్లా డైరెక్టర్‌గా హీనా బేగం విజయం



**శుభోదయ దైనమిక్,మెదక్** స్త్రీనిధి క్రెడిట్ ఫెడరేషన్ పాలకవర్గ ఎన్నికల్లో సంగారెడ్డి--మెదక్ ఉమ్మడి జిల్లా డైరెక్టర్‌గా విజయం సాధించిన హీనా బేగంను నారాయణ్‌ఖేడ్ ఎమ్మెల్యే డా. పట్లోళ్ల సంజీవరెడ్డి తన నివాసంలో ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధిలో స్త్రీనిధి కీలక పాత్ర పోషిస్తోందని, మహిళా సంఘాల బలోపేతానికి హీనా బేగం కృషి చేయాలని ఆకాంక్షించారు. హీనా బేగం మాట్లాడుతూ తన విజయానికి సహకరించిన మహిళా సంఘాల ప్రతినిధులకు, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ మహిళల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తానని చెప్పారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో విద్యుత్ భద్రతపై అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై ప్రవీణ్ రెడ్డి




**శుభోదయ దైనమిక్ , పెద్ద శంకరంపేట** వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెద్ద శంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి సూచించారు. తెగిపోయిన విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాల సమీపంలోకి వెళ్లవద్దని, తడి చేతులతో విద్యుత్ పరికరాలను తాకరాదని హెచ్చరించారు. ఇంటి వైరింగ్, ఎర్తింగ్‌ను పరిశీలించుకోవాలని, లోపాలు ఉంటే అర్హత కలిగిన ఎలక్ట్రిషియన్‌తోనే మరమ్మతులు చేయించాలని తెలిపారు. వర్షాల సమయంలో రోడ్లపై వాహనదారులు నెమ్మదిగా ప్రయాణించాలని, విద్యుత్ షాక్ ఘటనలు జరిగితే వెంటనే విద్యుత్ సరఫరా నిలిపివేసి 108కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజల ప్రాణ భద్రతే తమ ప్రాధాన్యమని, పోలీసు, విద్యుత్ శాఖ అధికారులతో సహకరించి ప్రమాదాలను నివారించాలని ఎస్సై కోరారు.

